బీసీ కులాల భవనాలపై కుట్ర

జీ.వో, నం.14 ను వెంటనే రద్దు చేయాలి

మీరు ఒకటైతే మేం బీసీలం ఒకటి కామా..

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు



శివ్వంపేట నవంబర్ 3 వాయిస్ టుడే :తెలంగాణ నిర్మాణంలో, సంస్కృతిలో, ఉత్పత్తి రంగంలో వెన్నెముకగా నిలిచిన వెనుకబడిన తరగతుల (బీసీ) ఆత్మగౌరవంపై ప్రస్తుత ప్రభుత్వం కక్షా సాధింపు చర్యలకు దిగడం తగదని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 36 బీసీ కులాలపై ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేఖ చర్యలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు మాట్లాడుతూ శతాబ్దాల అణచివేతను ఎదిరించి, తమకంటూ ఒక సామాజిక భద్రతను, అస్తిత్వాన్ని చాటుకోవడానికి గత ప్రభుత్వం కేటాయించిన 'ఆత్మగౌరవ భవనాల' భూములను, వాటి స్వయంప్రతిపత్తిని కాలరాసేలా ఇప్పటి తెచ్చిన జి.ఓ. 14 ఉత్తర్వులు అత్యంత దుర్మార్గమైనవన్నారు. దీనిని మున్నూరు కాపు సంఘం తరఫున, 36 బీసీ కులాల ఆత్మగౌరవ కార్యాచరణ కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వంలోని అగ్రకులాల నాయకుల ఒత్తిళ్లతో, బీసీలను ఎప్పటికీ అణగదొక్కాలని, తమకిందే ఉంచుకోవాలనే కుట్రపూరిత ధోరణితోనే ప్రభుత్వం ఈ జీవోను తీసుకురావడం ఇంతవరకు సమంజసం అని పుట్టం ప్రశ్నించారు . గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల సంక్షేమం, స్వయం ప్రతిపత్తి కోసం బీసీ కులాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి భూములిచ్చి, కొన్ని కులాల వారికి నిధులు కూడా ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. బీసీ కుల సంఘాలకే పూర్తి యాజమాన్య, నిర్వహణ స్వేచ్ఛను ఇచ్చిందని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలను పూర్తిచేసి ఆయా కులాలకు అప్పగించాల్సింది పోయి ఇష్ట రితిన వ్యవహరిస్తూ, రాష్ట్రంలో ఏక్ నిరంజన్ పాలన కొనసాగించడం సిగ్గుచేటు అన్నారు. బీసీ కులాలకు సంపూర్ణ యాజమాన్య హక్కులను ఇవ్వకుండా ఎందుకు నిరాకరిస్తూ, కుల సంఘం తమ బిడ్డలు చదువుల కోసం, సమావేశాల కోసం నిర్మించుకునే భవనాలపై కూడా ప్రభుత్వాల పెత్తనం చేయడం అత్యంత దుర్మార్గకరమని ఆయన ఆక్రోషం వెలగక్కారు. జీవో 14లోని నిబంధనలు చూస్తుంటే ఇది ఆత్మగౌరవ భవనమా లేక బీసీలను బందీలుగా మార్చే చీకటి రాజ్యం రూపొందించిన జీవోనా? అనే సందేహం కలుగుతున్నది. కమిటీల ఏర్పాటులోనూ, నిర్వహణలోనూ ప్రభుత్వం, అధికారుల గుత్తాధిపత్యం చెలాయిస్తూ, అన్ని అధికారాలను తమ గుప్పిట్లో పెట్టుకొని, కులస్తులు అందరూ కలిసి ఎన్నుకున్న రాష్ట్ర కార్యవర్గాన్ని, కుల పెద్దలను మూగ ప్రేక్షకులుగా మార్చాలని ఈ ప్రభుత్వం కుట్రతో వ్యవహరిస్తుందని బీసీలకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన జీవోను చూస్తూ బహుజనులు ఊరుకోరన్నారు. భూములను అమ్ముకోవడం లేదనే సాకుతో, వాటిపై ఎలాంటి వాణిజ్య లేదా స్వయం అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోకుండా కట్టడి చేయడం ద్వారా ఆ భవనాలను నిరుపయోగంగా మార్చాలని ఈ ప్రభుత్వం ఆ విధంగా ప్రయత్నాలు చేయడం బడుగులపై పాశవికా అస్త్రాన్ని ప్రయోగించడం కాదా అని సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ప్రశ్నించారు. ఈ ప్రభుత్వ కుట్రలను బీసీ సమాజం గమనిస్తూ, అన్ని విషయాలను, గమనంలోకి తీసుకుంటుందని, బీసీ కులాలవారు తమ సొంత విరాళాలతో భవనాలు కట్టుకున్నా సరే, ప్రభుత్వానికి నెలవారీ నివేదికలు ఇవ్వాలనే బానిసత్వపు నిబంధనలు బీసీ కులాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. నేడు ప్రభుత్వ పాలకులు తమ దయా దాక్షిణ్యాల కోసం బీసీలు ఎదురుచూడాల్సిన దుస్థితి తీసుకువచ్చారని చెప్పారు. బీసీల న్యాయమైన డిమాండ్లు 1. బీసీల ఆత్మగౌరవాన్ని, హక్కులను హరించే జీ. ఓ. ఎం.ఎస్ నెం. 14 (తేది: 29-10-2026) ను ప్రభుత్వం వెంటనే బేషరతుగా రద్దు చేయాలి.

2. 2018 నాటి జీవోల ప్రకారం బీసీ కుల సంఘాలకే పూర్తి యాజమాన్య, నిర్వహణ స్వేచ్ఛను ఇవ్వాలి. 3. బీసీ కులాల వారీగా పెండింగ్లో ఉన్న నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. ఒకవేళ ప్రభుత్వం తన అహంకార పూరిత వైఖరిని మార్చుకోకపోతే, బీసీ కులాలన్నీ ఒక్కటై ఉమ్మడి పోరాటానికి సిద్ధమవుతున్నాయని సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఆత్మగౌరవం కోసం పుట్టిన ఈ భవనాలే పాలకుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా చైతన్య కేంద్రాలుగా మారుతాయని, తెలంగాణ పోరాటాలకు పేరుగాంచిన గడ్డ అని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది బీసీలతో కలిసి ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి తీరును, ఈ ప్రభుత్వాన్ని సర్దార్ తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న ముఖ్యమంత్రి చెప్పేది ఒకటి, చేసేది మరొకటి అని, ముఖ్యమంత్రి అవలంబిస్తున్న ప్రాధాన్యతల క్రమం ఏమిటని సర్దార్ సూటిగా ప్రశ్నించారు. నీది తెనాలి, నాది తెనాలి, నువ్వు రెడ్డి వీ, నేను రెడ్డి ని అనే సీఎం వైఖరి సరైనది కాదని, దీంతో రాష్ట్రంలో అలజడులు పేట్రేగి, ఇది నిరంకుశత్వం వైపు దారితీస్తుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



మంత్రి వాకిటి శ్రీహరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

మక్తల్ 03 నవంబర్ వాయిస్ టుడే ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఉండడంతో... మంగళవారం మక్తల్ వచ్చిన సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి టౌన్ అధ్యక్షుడు ఆలుకూరి రవికుమార్ పూల కుండీ ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ... మక్తల్ నియోజకవర్గం 2000 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రజానాయకుడు వాకిటి శ్రీహరి గారిని తెలిపారు. అభివృద్ధిలో ఆయనకు సహకరించి నియోజకవర్గం ను నెంబర్ వన్ గా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కలాల్ నీల గౌడ్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయినిలకు సన్మానం

రాయికల్ (వాయిస్ టుడే): విధి నిర్వహణతో పాటు తమ పిల్లల విద్యా బాధ్యతను కూడా సమర్థంగా నిర్వర్తిస్తూ ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలుస్తున్నారు. చెర్లకొండాపూర్ ఎంపీపీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఎన్.శ్యామల తన కుమారుడిని అదే పాఠశాలలో నాలుగో తరగతిలో చేర్పించారు. ఇటిక్యాల ఎంపీపీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న పి.కవిత తన కుమార్తెను అదే పాఠశాలలో ఐదో తరగతి చదివిస్తున్నారు. తాము పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలలపైనే నమ్మకంతో తమ పిల్లలను అక్కడే చదివిస్తున్న వీరి నిర్ణయం పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా ఎస్‌జీటీయూ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.శ్యామల, పి.కవితను ఆదర్శ ఉపాధ్యాయులుగా గుర్తించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రాఘవులు,భూపతిపూర్ పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణి,ఎస్‌జీటీయూ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేష్ తదితర సంఘ బాధ్యులు పాల్గొన్నారు.



భూసార పరిరక్షణే లక్ష్యంగా రైతులకు అవగాహన కార్యక్రమం

– ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి!

– విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఓదెల సంపత్

– మండల వ్యవసాయ అధికారి పైడితల్లి

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా నవంబర్ -03 వాయిస్ టుడే: భూసార పరిరక్షణతోనే భవిష్యత్తులో వ్యవసాయాన్ని లాభసాటిగా కొనసాగించవచ్చని మండల వ్యవసాయాధికారి పైడితల్లి అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేతి బచావో భూసార పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని గర్రెపల్లి గ్రామ రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి పైడితల్లి మాట్లాడుతూ, భూసార పరిరక్షణలో భాగంగా రైతులు తమ పొలాల నుంచి మట్టి నమూనాలను సేకరించి వ్యవసాయ శాఖకు అందజేయాలని సూచించారు. సేకరించిన మట్టి నమూనాలను ల్యాబ్‌కు పంపించి పరీక్షల ఫలితాలను రైతులకు అందజేస్తామని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గత సీజన్‌లో సేకరించిన మట్టి నమూనాల పరీక్ష ఫలితాలను రైతులకు అందజేస్తూ, వాటి ఆధారంగా సిఫారసు చేసిన ఎరువులను మాత్రమే వినియోగించాలని సూచించారు. అనంతరం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, పెద్దపల్లి శాస్త్రవేత్త డా. ఓదెల సంపత్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వరి పంటకు బదులుగా మొక్కజొన్న, జొన్న, అపరాల వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు.అలాగే వరి కోతల అనంతరం మిగిలే కొయ్యకాళ్లను కాల్చకుండా, భూమిలోనే కలియదున్ని సేంద్రియ పదార్థంగా మార్చుకోవాలని సూచించారు. దీనివల్ల భూసారం మెరుగుపడటంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఈ. పైడితల్లి, గర్రెపల్లి ఏఈఓ ఆనందరావు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు..

రాష్ట్ర స్థాయి అండర్ 17 అథ్లెటిక్స్ పోటీలకు

రాయికల్ మండలం అల్లీపూర్ విద్యార్థిని ఎంపిక



రాయికల్(వాయిస్ టుడే): ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలలో భాగంగా అండర్ 17 బాలికల విభాగం లో హై జంప్ లో అల్లీపూర్ విద్యార్థిని శీ. శశిప్రియా రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ కుమార్ పి డి క్రిష్ణ ప్రసాద్ లు తెలిపారు.ఎంపికైన విద్యార్థినినీ సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్ ఉపాధ్యాయులు అభినందించారు.



అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

– ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడమే లక్ష్యం

– కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా నవంబర్-03 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీరాంనగర్ గణేష్ మండపం వద్ద తొమ్మిదవ వార్డులో కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.వార్డులోని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు రేషన్ సరుకుల పంపిణీలో మరింత సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం, నిత్యావసర సరుకులు, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలను లబ్ధిదారులకు వివరించారు.ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు వారి దృష్టికి తీసుకెళ్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీపీఓ మహేందర్ రెడ్డి, మెంగాని శ్రీనివాస్, తిరుమల, జమున, నల్లవెల్లి రాజమౌళి, నాంపల్లి విజయ్,వార్డు ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



యువ రైతుల ఆత్మీయ కలయిక

రాయికల్ (వాయిస్ టుడే): జగిత్యాల జిల్లాలోని పలు మండలలా యువ రైతుల సమ్మేళనం నిర్వహించారు ఉద్యానవన మరియు వ్యవసాయ అధికారులు రానునున్న ఎలినినో కాలంలో పంటలు సాగు నీటి లభ్యత పై అదార పడుతుంది. ఉద్యానవన పంటలు నీటి అవసరం తక్కువ నిత్య ఆదాయం ఉంటుంది. యువకులు జిల్లాకే ఆదర్శం మీరు చేస్తున్న కృషి నిజంగా ఆదర్శం అంటూ మహిళా రైతుల ఉద్దేశించి డి హెచ్ ఓ లత కొనియాడారు. చాలా యువత వ్యవసాయం పై మక్కువ పెంచుకొని సాగులో సాంకేతిక పెంచుకుంటూ లాభాలు పొందాలన్నారు. జిల్లా లోని మల్లాపూర్ మండలంలోని ముత్యం పేట, సిర్పూర్ కోరుట్ల మండలం ధర్మారం, సారంగ పూర్ మండలం పెంబట్ల, ఆలూరు రైతులతో కలిసి జాతీయ ఉత్తమ మహిళా రైతు బండారి విజయ వెంకటేష్ లను సన్మానించారు ఈ కార్యక్రమం లో ఫ్రెండ్స్ ఫరెవర్ మిత్రబృందం,డి ఎ ఓ భాస్కర్, నాబార్డ్ డిడి ఎం దిలీప్ , సైంటిస్ట్ తిరుపతి, అసెంబ్లీ అభిప్రాయం ఏ ఓ ముక్తిఈశ్వర్, హెచ్ ఈ ఓ అన్వేష్ మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి,రాజు, తిరుపతి, శేఖర్, ఆదిరెడ్డి, మల్లారెడ్డి, గంగారెడ్డి, సతీష్, మహిళా రైతులు పాల్గొన్నారు.

డిజిటల్ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

ఝరాసంగండీసీసీబీ బ్యాంక్ మేనేజర్ రాజు

జహీరాబాద్ వాయిస్ టుడే నవంబర్ 03 : సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంలో పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐకేపీ వీవోఏల సమావేశంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) ఝరాసంగం శాఖ మేనేజర్ రాజు పాల్గొని ఖాతాదారులకు వివిధ బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ ఆర్థిక పథకాలు, డిజిటల్ బ్యాంకింగ్ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై), ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్‌బీవై) పథకాలలో అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని సూచించారు. బ్యాంకు ఖాతాదారులు రీ-కేవైసీ, సెంట్రల్ కేవైసీ ప్రక్రియలను పూర్తి చేయడంతో పాటు తమ ఖాతాలకు నామినీ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఆర్థిక సమ్మిళిత పథకాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, వివిధ డిపాజిట్ పథకాలు, నెలవారీ పొదుపు ఖాతాలు (ఆర్‌డీ), బ్యాంకు లాకర్ సదుపాయం, బంగారు రుణాల గురించి వివరించారు. డిజిటల్ లావాదేవీలు నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు ఓటీపీ, పిన్ వివరాలు వెల్లడించరాదని, సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మధుమేహం, బీపీ పరీక్షలు

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఉచిత మధుమేహం (షుగర్), రక్తపోటు (బీపీ) పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 60 మందికి ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధావేణి మురళి గౌడ్, మ్యకల రమేష్, దాసరి గంగాధర్, కొత్తపల్లి రంజిత్, మచ్చ శేఖర్, కొయ్యడి మహిపాల్ రెడ్డి, సామల సత్యనారాయణ, కురుమ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, బెక్కం తిరుపతి, సంకోజి అశోక్, ఆశన్న, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, ఆర్ఎంపీ డాక్టర్ కటకం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సత్యాన్వేషణ మహాసభలను విజయవంతం చేయాలి

గోడపత్రిక ఆవిష్కరించిన దైవజనులు అమరుపాల్

జహీరాబాద్ వాయిస్ టుడే నవంబర్ 03: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నవంబర్ 27, 28, 29 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించనున్న 21వ వార్షికోత్సవ సత్యాన్వేషణ మహాసభలను విజయవంతం చేయాలని దైవజనులు అమరుపాల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం మహాసభలకు సంబంధించిన గోడపత్రికను జహీరాబాద్ పట్టణం లోని రాజా ప్యాలెస్ లో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లిలి"మానవ భవిష్యత్తు ఎలా ఉండబోతుంది?"లిలి అనే అంశంపై ముఖ్య ప్రసంగికులుగా దైవజనులు కేఆర్ జూన్ ప్రత్యేక సందేశం అందించనున్నట్లు తెలిపారు. సంగారెడ్డి పట్టణంలోని సీఎస్ఐ గ్రౌండ్‌లో ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు మూడు రోజుల పాటు సభలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఆధ్యాత్మిక సత్యాన్వేషణ మహాసభలకు జహీరాబాద్ ప్రాంతం నుండి ప్రజలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రాయికోటి నర్సింలు, ఆత్మకూరు జ్ఞానం సదాశివ పేట వారు తదితరులు పాల్గొన్నారు.